17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 28 మే 2024 | పేజీలు 9

పనులన్నీ వేగవంతం చేయాలి

ప్రతి ఒక్కరూ కౌంటింగ్ పైనే

# 100 శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మేజర్ న్యూస్ :**
సాధారణ ఎన్నికల కౌంటింగ్ పై ప్రతి ఒక్కరూ 100 శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సాధారణ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించడం జరిగిందని, కౌంటింగ్ ప్రక్రియను కూడా ప్రశాంతంగా నిర్వహించా లన్నారు. కౌంటింగ్ కోసం వెంటనే పనులు మొదలు పెట్టాలని, పనులన్నీ వేగవంతం చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రం రిటర్నింగ్ అధికారుల నియంత్రణలో ఉండాలని, కౌంటింగ్ ని సజావుగా నిర్వహిస్తామనే నమ్మకం ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. కౌంటింగ్ పర్సనల్ 2వ ర్యాండమైజేషన్

03

## ఇది అనంత రూరల్ సర్వేనెంబర్ 14లో మాయ

- ఓ రూ. 4కోట్లు ఓ మాజీ ప్రజాప్రతినిధికి, అధికారికి సెటిల్మెంట్
- చోద్యం చూస్తున్న అహుడా, చూసి చూడనట్లు పంచాయతీఅధికారి

అది తప్పని తెలుసు. ఆ తప్పు చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి రూ.కోట్లల్లో నష్టం వాటిల్లుతుందన్న విషయం కూడా తెలుసు. అంతా తెలుసు అందరికి తెలుసు. కాసుల కోసం కక్కుర్తి పడి రియల్ వ్యాపారులకు సహకరిస్తున్నారు, ఓ మాజీ ప్రజాప్రతినిధి, స్థానిక పంచాయ తీ అధికారి. అక్రమ సంపాదనే లక్ష్యంగా అనధికారిక వెంచర్లను ప్రోత్స హిస్తూ రూ.కోట్లు కొల్లగొడుతున్నారు.

**అనంతపురం రూరల్, మేజర్ న్యూస్**

**వివరాల్లోకి వెళితే...**

అనంతపురం రూరల్ పరిధిలోని సర్వే నెంబర్ 14 కళ్యాణదుర్గం రోడ్డు బాలాజీ విల్లాస్‌కు వెనక వైపు దాదాపు 6 ఎకరాలకు పైచిలుకు భూమిలో ప్రభుత్వ నియమ నిబంధనలకు




విరుద్ధంగా వ్యవసాయ భూమిలో "అంతా మా ఇష్టం ధనార్జనే మా ధ్యేయం"అన్నట్లుగా ప్రభుత్వానికి పన్ను రూపేణా కట్టాల్సిన మొత్తాలను సైతం దిగమింగుతున్నారు. అడ్డుకోవాల్సిన పంచాయతీ కార్యదర్శికి, తప్పును ఖండించాల్సిన ప్రజాప్రతినిధికి రూ.కోట్లు ఆశ చూపి వారిచేతనే అహుడా అధికారుల కళ్ళకు గంతలు కట్టారని తెలిసింది.

**వైసీపీ ముసుగులో క్రయవిక్రయాలు..**

ప్రభుత్వ నిబంధనల మేరకు... అది ఏదైనా సరే ఒక భూమిని ప్లాట్లు గా విభజించి క్రయ, విక్రయాలు జరపాలన్న ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా

03




## ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే అధికంగా వసూల్...

## ఫీజుల పట్టిక కనిపిస్తే ఒట్టు..




జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించేరా.. ఫీజుల పట్టికలోని ఫీజుల కంటే అధికంగా వసూలు చేసే ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకునేరా.. విద్యాశాఖ అధికారుల చిత్తశుద్ధి ని వేచి చూద్దాం..



- ఒలంపియాడ్.. టెక్నో.. మెడికల్.. ఐకాన్.. స్పార్క్ పేరిట తల్లిదండ్రులకు బురిడి
- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు...
- అదే అదనుగా దోపిడీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

ఏ ప్రైవేట్.. కార్పొరేట్ పాఠశాల చూసిన ఏముంది గర్వకారణం సమస్తం ఫీజుల పీడనం. ఔను.. ఫీజుల దోపిడీలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పోటీపడి మరి విద్యార్థుల తల్లిదండ్రులను అప్పుల ఊబిలోకి నెట్టుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయిలోనే వేలు లక్షలు ఫీజులు వసూలు చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తూ.. ఫీజు రెగ్యులేటరీ పేరిట నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించింది. పంచాయతీలు మున్సిపాలిటీలు కార్పొరేషన్లు వారిగా ఫీజులు వసూలు చేయాలని స్పష్టం చేసింది. ఆయా విద్యాసంస్థల్లో ఏయే తరగతికి ఎంత మొత్తంలో ఫీజు వసూలు చేయాలో ఫీజుల పట్టికను ఏర్పాటు చేయాలని..

మిగతా 4లో




02

క్యాజువాలిటీలో

## డిష్యుం.. డిష్యుం

- ఆదివారం రాత్రి ఘటన
- వైద్యుల తీరుపై రోగుల అసంతృప్తి
- పర్యవేక్షణ లోపం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న క్యాజువాలిటీలో ఆదివారం రాత్రి డిశుం డిశుం సాగింది. ఇద్దరు రోగులు తమకు పూర్తిస్థాయిలో వైద్యం అందలేదని వైద్యులు వైద్య బృందంతో వాగ్వివాదానికి దిగారు. గంటల తరబడి వైద్యం కోసం వేచి ఉండాల్సిందేనా అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైద్యం అందించేందుకు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో వారిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో ఇలాంటి పరిస్థితి ఉండడం పై వారు తీవ్రంగా మండి పడ్డారు. ఆసుపత్రి పరిధిలో వైద్యం అందించాలంటే తీవ్ర నిర్లక్ష్యం




కౌంటింగ్ రోజు

## పటిష్ట బందోబస్తు చేపట్టండి

## జిల్లా ఎస్పీ గౌతమిశాలి

**జిల్లాలోని ఎస్సై, ఆపై స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్పీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
జిల్లాలో హింసాత్మక ఘటనలకు తావులేకుండా కౌంటింగు రోజున పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశించారు. జిల్లాలోని ఎస్సై, ఆపై స్థాయి అధికారులతో ఎస్పీ గారు తన క్యాంపు కార్యాలయం నుండీ ఈరోజు జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ప్రస్తుతం కొనసా గుతోన్న భద్రతా చర్యలను సమీక్షించారు. కౌంటింగు రోజున ఎలాంటి చర్యలు చేపట్టాలో దిశానిర్దేశం చేశారు. కార్యాచరణ ప్రణాళికలతో జిల్లాలో ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన బందోబస్తు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రౌడీషీటర్లు, కిరాయి హంతకులు, చెడునడత కల్గిన వారిని, సమస్యలు సృష్టించే ట్రబుల్

మిగతా 2లో

# రైతులందరికి సాగుకు సరిపడా అన్ని రకాల విత్తనాలు 90శాతం సబ్సిడితో అందించాలి

- ఏపి రైతు సంఘం నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ నందు రైతులందరికి సాగుకు సరిపడు అన్ని రకముల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, 90%శాతము సబ్సీడితో రైతులకు అందించాలని ఏపి రైతు సంఘము రాష్ట సమితి పిలుపు మేరకు రైతులను అన్నివిధాలుగా అధుకోవాలని మండల తహాశీల్దార్ కార్యాలయాల దగ్గర వినతి పత్రాలు అందించాలన్న పిలుపు మేరకు సోమవారం ఏపి రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, రాష్ట్ర సంస్థ సభ్యులు మురళీకృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం నాయకులు ఉమర్ భాష గుంతకల్లు మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఆఫీసర్‌కు వినతిపత్రము అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల భీమా తక్షణమే రైతులకు అందించాలని, అనంతపురం జిల్లా రైతాంగం ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాలతో చీడపీడలతో వేరుశనగ, పత్తి, మిరప, వరి, మొక్కజొన్న కంది ఆముదము జొన్న, సద్ద, ఉలవ, పెసర, అలసంద, అనేక రకమైన పంటలు ప్రైవేటు వ్యక్తులందరూ అధిక వడ్డీలతో తీసుకొని సాగు చేసి పెట్టిన పెట్టుబడి ఒకపక్క రాక మరో ప్రక్కన నకిలీ విత్తనాల వలన నష్టపోవడం జరుగుతున్నది, అందుకే ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలను రైతులకు సరిపడు విత్తనాలు పూర్తీగా స్టాక్ పెట్టీ రైతులకు అందించాలన్నారు.

# కౌంటింగ్ రోజు పటిష్ట బందోబస్తు చేపట్టండి

▸▸ మొదటి పేజీ తరువాయి

మాంగర్స్ ను ఎవర్నీ వదలకుండా ముందస్తు చర్యలులో భాగంగా బౌండోవర్లు చేయించాలన్నారు. ఇదివరకే కేసులు ఉండి ఇటీవల జరిగిన ఎన్నికలలో ఘర్షణలకు దిగిన వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని ఆదేశించారు. ఫ్యాక్షన్ ప్రభావిత/ సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు పికెట్లు పటిష్టంగా నిర్వహించి ఆయా గ్రామాల్లోని తాజా పరిస్థితులపై సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లాగ్ మార్చ్ లు, కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు, వాహనాల తనిఖీలు, గ్రామసభలు నిర్వహించడం విస్తృతం చేయాలన్నారు. డ్రోన్లు వినియోగించి ఫలితాలు వెల్లడయ్యాక విజయోత్సవ ర్యాలీలు నిర్వహించే వారిపై చట్టపరంగా చర్యలు చేపట్టాలన్నారు. 144 సెక్షన్ తు.చ తప్పకుండా అమలు చేయాలని... ఐదుగురి కంటే మించి గుమిగూడితే ఉల్లంఘనల కింద చట్టపరంగా ముందుకెళ్లాలని సూచించారు. ఎన్నికల పోటీ అభ్యర్థుల నివాసాలు, పరిసరాలలో భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు సిసికెమేరాల పర్యవేక్షించాలన్నారు.

# 90శాతం సబ్సిడితో రైతులకు విత్తనాలు అందించాలి

- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో వరుస కరవులు, అప్పుల బాధతో సతమతమవుతున్న రైతులకు 90శా తం సబ్సిడితో రైతులకు విత్తన కాయల ను సరఫరా చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లి కార్జున డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం అనంతపురం రూరల్ మండలం తహాశీల్దార్ సుబ్రహ్మణ్యం నాయుడుకు జిల్లా రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ రైతాంగం ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాలతో చీడపీడలతో వేరుశనగ ,పత్తి ,మిరప, వరి, మొక్కజొన్న, కంది ఆముదము జొన్న ,సద్ద, ఉలవ, పెసర, అలసంద ,అనేక రకమైన పంటలు ప్రైవేటు వ్యక్తులందరూ అధిక వడ్డీలతో తీసుకొని సాగు చేసి పెట్టిన పెట్టుబడి ఒకపక్క రాక మరో ప్రక్కన నకిలీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. జిల్లా రైతులను ఆదుకు నేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలను రైతులకు సరిపడు విత్తనాలు పూర్తీగా నిల్వ ఉంచి రైతులకు ఎన్ని ఎకరాలు సాగు చేస్తే అన్ని ఎకరములకు అన్ని రకాల విత్తనాలను ఎరువులను పురుగుమం దులను 90% శాతం సబ్సిడీతో ఇచ్చి పంటలు పండిన తర్వాత మద్దతు ధరతో రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ అనంతపురం రూరల్ మండల కార్యదర్శి ఎం . రమేష్ , రైతు సంఘము నాయకులు రాము, భాస్కర్ రెడ్డి, అక్కులప్ప పాల్గొన్నారు.



# ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం...

## అనంతపురం ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా ఎస్ఎండి షఫీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం అనంతపురం ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ ఎం డి షఫీ నియమితులయ్యారు. సోమవారం హెల్త్ ఎడ్యుకేటర్ హెచ్ఎండిసిపి ఎంపిక వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రం లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో రెండు రోజుల క్రితం ( ఆదివారం ) ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. సమావేశంలో ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అరవపాల్ తనను అనంతపురం ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా ఎంపిక చేస్తూ సంబంధిత నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్ ఎం డి షఫీ తెలిపారు. కన్వీనర్ తో పాటు మరి కొంతమందిని సంఘం సభ్యులుగా నియమించినట్లు వివరించారు. జిల్లా కన్వీనర్ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ ఎం డి షఫీ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, సంఘం ప్రతినిధుల సలహాలు సూచనలతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఎస్ఎండి షఫీ తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు మల్లేపల్లి పామన్న, రఘు బాబు, సయ్యద్ షఫీ, శ్రీనివాసులు తదితరులకు ఎస్ఎండి షఫీ కృతజ్ఞతలు తెలిపారు.

# క్యాజువాలిటీలో డిష్యూం.. డిష్యూం

▸▸ మొదటి పేజీ తరువాయి




వహిస్తున్నారంటూ పెద్ద ఎత్తున వారు వాగ్వివాదానికి దిగారు. రోడ్డు ప్రమాదం జరిగి ఆసుపత్రికి వస్తే వ్యవహరించాల్సిన తీరు ఇదేనా అంటూ వారు తీవ్రంగా మండిపడ్డారు. ఒక తరుణంలో వైద్యులపై వైద్య సిబ్బందిపై దాడికి యత్నించారు. అక్కడే ఉన్న సిబ్బంది వారిని వారించడంతో వెనక్కి తగ్గారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రాత్రి సమయాలలో ప్రత్యేకమైన చొరవతో సెక్యూరిటీ సిబ్బందిని మరింతగా పెంచాల్సిన అవసరం ఉందని అక్కడ ఉన్న వారు కోరుతున్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు జరిగి మద్యం మత్తులో ఉన్నవారు ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వైద్యం కోసం వచ్చిన వారు వైద్యులపై సిబ్బందిపై దాడులకు వెనుకాడడం లేదంటూ వాపోతున్నారు. ఈ అంశానికి సంబంధించి గతంలోనూ దాడులు జరిగిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వాటిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్యాజువాలిటీలో ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారు అంటూ తీవ్ర ఆరోపణల వ్యక్తం అవుతున్నాయి. వైద్యుల పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడంతో ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా గతంలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన అంశానికి సంబంధించి తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. క్యాజువాలిటీకి వచ్చే వారికి ఎప్పటికప్పుడు వైద్యం అందిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని అంటున్నారు.

గతంలో కేవలం ప్రాథమిక వైద్యాన్ని అందించి ఆయా వార్డులకు రోగులను తరలించే విధంగా చర్యలు చేపట్టారు. కానీ ప్రస్తుతం ఆ విధానాన్ని పూర్తిగా వదిలేసి నూతనంగా క్యాజువాలిటీలోనే అన్ని వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. దీంతో క్యాజువాలిటీలో పెద్ద ఎత్తున రోగుల తాకిడి కొనసాగుతోంది వైద్యం అందించాలన్న తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. సాధారణ రోజుల్లో కంటే ఆదివారం పెద్ద సంఖ్యలో ఓపీల సంఖ్య నమోదు అవుతున్న నేపథ్యంలో ఆయా విభాగాల వైద్యులను ప్రత్యేకంగా నియమించి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.



# జేఎన్టీయూలో పండిట్ నెహ్రూ వర్ధంతి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని పరిపాలన భవనములో నిర్వహిచారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రములో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు, రెక్టార్ ఆచార్య ఎం. విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

అనంతరం జె.ఎన్.టి.యూ. ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు మాట్లాడుతూ సాంకేతిక రంగం అబివృద్ధి చెందినప్పుడు దేశం అబివృద్ధి సాధిస్తుందని దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు అన్నారని, ఆ దిశగా అందరు ప్రయత్నం చేయాలని తెలిపారు. పరిశోదనాత్మకంగా ఆలోచించినప్పుడు నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుంది తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ భారత దేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి అని, నెహ్రూ చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య వి. సుమలత, ఆచార్య భానుమూర్తి, ఆచార్య ఈశ్వర్ రెడ్డి, ఆచార్య కిరణ్మయి, ఆచార్య సుజాత, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య దుర్గా ప్రసాద్, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య శోభా బిందు, ఆచార్య సురేష్ బాబు, వైస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరుణ కాంతి, పి ఆర్ ఓ డాక్టర్ ఎం. రామ శేఖర రెడ్డి, మాజీ ఆచార్యులు వి. శంకర్, స్పోర్ట్స్ కౌన్సిల్ శ్రీ జోజిరెడ్డి, డి ఆర్ లు, ఏ ఆర్ లు, భోధన, భోధనేతర సిబ్బంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




# వైద్య సేవలు అందించడంలో వెనకబడ్డ వారికి మెమోలు అందించండి

డా.ఈ బి దేవి, డియంహెచ్ఓ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సమావేశ భవనం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి అధ్యక్షతన వివిధ రకాల వైద్య సేవలు అందించడంలో వెనకబడిన వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల వైద్య అధికారులు మరియు ఇతర సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందించే అన్ని రకాల వైద్య సేవలు నందు 98% ప్రగతి సాధించాలని ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల లో వైద్యాధికారులు సమీక్ష సమావేశాలు నిర్వహించి వైద్య సేవల ప్రగతి సాధించడంలో వెనకబడ్డ ఏ ఎన్ ఎం లను గుర్తించి వారికి మెమో లను ఇచ్చి వైద్య సేవలు అందించడం లో వెనుకబడ్డానికి కారణాలు తెలుసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు అందించే వ్యాధి నిరోధక టీకాల లోను, గర్భిణీ స్త్రీల నమోదు మరియు వైద్య సేవలు అందించడంలోనూ ఐ రిస్క్ లో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలను గుర్తించడంలోనూ మరియు అన్ని రకాల వైద్య సేవలు అందించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. యుగంధర్, స్టాటిస్టికల్ అధికారి మహమ్మద్ రఫీ, సంబంధిత సూపర్వైజర్ సిబ్బంది లక్ష్మన్న, హేమలత, జమీల,రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

### ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే

# కఠిన చర్యలు తప్పవు

**- ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మండలంలో సమస్యాత్మక గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్టూన్ సర్చ్ కార్యక్రమంతో పాటు సిబ్బందితో గ్రామాలను పర్యటించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో జూన్ 4వ తేదీ వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే సమస్య గల గ్రామాల్లో పర్యటించి శాంతి భద్రతకు వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. మండలంలో మురిడి, కళ్యం, సోమలాపురం, గోడిసెలపల్లి, మల్లికేతి, హీరేహాల్, ఓబులాపురం నాగలాపురం సిద్దాపురం తాండ గ్రామాల్లో కార్టూన్ సర్చ్ చేయబడిందన్నారు. పెట్రోల్ బంకుల్లో బాటిల్స్ కు పెట్రోల్ డీజిల్ సరఫరా చేసిన వారిపై తగు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా టపాసులు అమ్మిన వేల్చిన సంబరాలు జరిపిన వారిపై చట్టరీత్య చర్యలు చేపడతామని ఆయన వెల్లడించారు.

### తిమ్మాలపురం గ్రామంలో

# ఘనంగా బసవ జయంతి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** సోమవారం మండలంలోని తిమ్మాలాపురం గ్రామం నందు బసవ జయంతిని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం నందు మెట్టు విశ్వనాథ్ రెడ్డి హాజరై ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. తిమ్మాలాపురం గ్రామం నందు అంగరంగ వైభవంగా బసవ జయంతిని నిర్వహించడం జరిగింది. మేళా తలాలతో ఊరేగింపు కార్యక్రమంను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్టు విశ్వనాథ్ రెడ్డి. జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, తిమ్మాలాపురం నాయకులు శ్రీధర, బసవరాజు, జగనాథ్ రెడ్డి, రమేష్, గ్రామ ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

# భో "మేశారూ!

▸▸ మొదటి పేజీ తరువాయి

స్థానిక పంచాయతీ అనుమతి పొందిన తర్వాత అహుడా అనుమతి తప్పనిసరి. ఆయా శాఖలకు పన్ను రూపేనా చెల్లించాల్సింది చెల్లించి, ప్రజా ప్రయోజనార్థం వదలాల్సిన మిగులు భూమి, మొత్తం భూమిలో 14% వదలాలనే నిబంధన ఉంది. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ పరిధిలోని కక్కలపల్లి పొలం సర్వేనెంబర్ 14లో కొందరు వైసీపీ ముసుగులో మొత్తం 6.90 ఎకరాల్లో భూమిని చదును చేసి ప్లాట్లుగా మార్చి, క్రయవిక్రయాలు జరుపుతున్నారు. ఇక్కడ రమారమీ సెంటు విలువ దాదాపు రూ.పది లక్షల వరకు ఉంటుందని సమాచారం. అయితే ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి పంచాయతీ నుండి పొందాల్సిన అనుమతి పొందకుండా, అహూడా నుండి పొందాల్సిన అనుమతి పొందకుండా, ప్రజా ప్రయోజనార్థం వదలాల్సిన స్థలం వదలకుండా, ఇలా పూర్తిగా నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు వేసి క్రయవిక్రయాలు జరుపుతున్నారని 'మేజర్ న్యూస్' కు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ విషయంపైనే మార్చి 21న ప్రముఖంగా 'మేజర్ న్యూస్' ఒక కథనాన్ని ప్రచురించింది. మరో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది.. రాప్తాడు నియోజకవర్గం ముఖ్య ప్రజా ప్రతినిధి పేరు చెప్పి స్థానిక పంచాయతీ కార్యదర్శి రూ. 2కోట్ల మేర ఆ వెంచర్ దారులతో కొంచెం కొంచెంగా వసూలు చేసే ప్రయత్నంలో ఉన్నారని, అందువల్లే ఆ వెంచర్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని తెలుస్తోంది. స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి, అహుడా అధికారులకు కూడా ఈ అనధికారిక వెంచర్‌లో వాటాలు ఇవ్వాలని, అది కూడా అటువైపు రాకుండా చూసి చూడనట్లు వారు ఉండేందుకు వారి పేరు మీద పంచాయతీకి చెందిన ఓ అధికారి వసూలు చేశారని తెలిసింది. ఇంత వసూలు ఆరోపణ ఎదుర్కొంటున్న ఆ ప్రజాప్రతినిధి, ఆ పంచాయతీ అధికారి అధికారంలో నుండి వెళ్ళిపోతే ఆ వెంచర్ దారుల పరిస్థితి ఏంటి అన్నదే జవాబులేని ప్రశ్న... మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రజా ప్రతినిధులు, కొత్తగా వచ్చే అధికారి ఈ వెంచర్ పై దృష్టి పెడితే ఆ రియల్ వ్యాపారులా పరిస్థితి ఏంటి? ఇలా ఎన్నో అనుమానాలు కాసేపు పక్కన పెడితే ఉన్నత అధికారుల పేరుతో వసూళ్లకు పాల్పడిన ఆ కిందిస్థాయి సిబ్బందిపై ఏ ఉన్నత అధికారి చర్యల దిశగా అడుగులు వేస్తారో, మేము ఇంతే అన్నట్లుగా మౌనంగా ఉంటారో తెలియాల్సి ఉంది. మరింత సమాచారంతో మీ 'మేజర్ న్యూస్' మరో కథనంతో ఈ అనధికారిక వెంచర్లో ఎవరెవరికి ఇంకా వాటాలు ఉన్నాయి, ఈ విషయం ఆ వైసీపీ ముఖ్య నేతలకు తెలుసా, ఎన్నికల సమయంలో తాయిలాల్లో భాగంగా ఇది ఆ ముఖ్యుల సమక్షంలోనే ఇదంతా నడుస్తున్నదా? అన్నది కూడా తెలియాల్సి ఉంది.

### రైతులకు 90శాతం సబ్సిడీతో

# నాణ్యమైన వేరుశనగ విత్తనాలు ఇవ్వాలి

**- సిపిఎం నాయకులు**



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** రైతులకు 90శాతం సబ్సిడీతో నాణ్యమైన వేరుశనగ విత్తనాలు, కందులు, పెసలు, అలసందలు, ఆముదం, జొన్న విత్తనాలను ఉచితంగా ఇవ్వాలని సోమవారం తహశీల్దారు కార్యాలయంలో సిపిఎం నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ 2023ఖరీఫ్ వర్షాభావం వల్ల పంటలు మొత్తంగా నష్టపోయాయని, కరువు పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు పరిశీలించి జిల్లాలోని 29 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించార న్నారు. ఈ ఖరీఫ్ ప్రారంభం నుండే జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడే అవకా శం వుందని వాతవరణ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రకటిస్తుండడంతో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. అయితే గత సంవత్సరం పంటల నష్టంవల్ల సాగుకు అవసరమైన పెట్టుబడులు లేకపోవడం తీవ్ర సమస్యగా వుంది. మన ప్రాంతంలో ప్రధానంగా వేరుశెనగ సాగు చేస్తున్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం గతం మాదిరే 40 శాతం సబ్సిడీతో సరాఫరా చేయాలని నిర్ణయించింది. జిల్లా మొత్తం కరువుగా ప్రకటించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలి. అందువల్ల 90 శాతం సబ్సిడితో వేరుశెనగ విత్తనాలను సప్లయి చేయాలని, కందులు, పెసలు, అలసందలు, ఆముదం, జొన్న, సద్ద, కొర్ర విత్తనాలను ఉచితంగా ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలకు విత్తనకాయలు చేరుతున్నాయని, నాణ్యత పై ముందస్తు తనిఖీ లేక గత సంవత్సరాల్లో పంపిణీ సమయంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి, కావున విత్తనాల నాణ్యతను పరిశీలించడంతో పాటు, నాశిరకం విత్తనాలను సరఫరా చేసిన కంపెనీల మీద కఠిన చర్యలు తీసుకుని వ్యవసాయ సాగును పరిరక్షించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యదర్శి బి శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, సాకే నాగరాజు, కసాపురం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కౌంటింగ్ పైనే 100 శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



ప్రక్రియను జూన్ 2వ తేదీ నిర్వహించాలని, వారందరికీ శిక్షణ ఇవ్వాలన్నారు. పోలింగ్, ఆ తరువాత నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను అందించాలన్నారు. ఫిర్యాదులు ఉన్న ఉద్యోగులను కౌంటింగ్ డ్యూటీ కి వేయరాదని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం బ్యారి కేడింగ్ ఏర్పాటు ఉండాలన్నారు. కౌంటింగ్ కి సంబంధించి అభ్యర్థికి, ఏజెంట్ కి కౌంటింగ్ తేదీ, సమయం తెలియజేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సెంటర్ ను, టీంలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలోనూ హై స్పీడ్ ఇంటర్నెట్ ఉండాలని, బిఎస్ఎన్ఎల్, ఏపీ ఫైబర్ నెట్ కనెక్షన్లు సిద్ధంగా ఉండాలన్నారు. కౌంటింగ్ కోసం వచ్చే అధికారుల కోసం టీ, కాఫీ, స్నాక్స్ ఇవ్వడానికి అదే భవనంలో ఒక గది ఏర్పాటు చేయాలని, ప్రతి బ్లాక్ లోను రిఫ్రెష్మెంట్ రూమ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రిజర్వ్ స్టాఫ్ ని కూడా ఒక గదిలో కూర్చోబెట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఉదయం 6 గంటల నుంచి 07:30 గంటల వరకు బ్రేక్ ఫాస్ట్ అందించాలని, 10 రౌండ్ల అనంతరం అధికారులకు స్నాక్స్ ఇవ్వాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల కోసం బయట కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏజెంట్లకు ముందుగానే జూన్ 2వ తేదీన కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఐడి కార్డులను అందివ్వాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో టెంట్లు ఏర్పాటు చేయాలని, అక్కడ సెల్ ఫోన్లను ట్రంకు పెట్టెలలో భద్రపరచాలన్నారు. ఏజెంట్ల కోసం ప్రత్యేకంగా రిలాక్స్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో అభ్యర్థులందరికీ కుర్చీల ఏర్పాటు చేపట్టాలన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలోనూ పబ్లిక్ అడ్రస్ సిస్టం ఉండాలన్నారు. ప్రతి బ్లాక్ లోను అబ్జర్వర్ కి ఒక రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. అందులో ల్యాండ్ లైన్ ఫోన్, ఫ్యాక్స్, ఒక టీవీ ఉండాలన్నారు. ప్రతి ఆర్ఓ వద్ద ఒక డిప్యూటీ తహసిల్దార్, ఒక కంప్యూటర్ ఆపరేటర్ కు డ్యూటీ వేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ సూపర్వైజర్ రిటర్నింగ్ అధికారికి ఎదురుగా ముఖం కనబడేలా కూర్చునేలా చూడాలన్నారు. కౌంటింగ్ అయ్యాక ఈవీఎం సీల్ వేసేందుకు ప్రత్యేక బృందం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ రిజెక్షన్స్ కు సంబంధించి ఆర్ఓ హ్యాండ్ బుక్ లో కౌంటింగ్ చాప్టర్ పూర్తిగా చదవాలన్నారు. కౌంటింగ్ కోసం ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఓ వినీత్ కుమార్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూపాల్ రెడ్డి, జి.వెంకటేష్, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, ఈఆర్ఓ శిరీష, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉమామహేశ్వరమ్మ, వీర్రాజు, గురుస్వామి శెట్టి, నాగయ్య, అరుణ కుమారి, నరసింహారావు, రఘునాథరెడ్డి, ఈ.బి.దేవి, చౌదరి, ఖుష్బూ కొఠారి, సురేంద్ర, ఓబుల్ రెడ్డి, సుమంత్, వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజారావు, అప్పాజీ, శ్రీదేవి, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో నర్సుల బాధ్యత అత్యంత కీలకం

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** సమాజంలో నర్సుల బాధ్యత అత్యంత కీలకమని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. సోమవారం సాయంత్రం నగర శివారులోని ఆదర్శ నర్సింగ్ కళాశాలలో కళాశాల దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, కళాశాల కరస్పాండెంట్ సతీష్ కుమార్ యాదవ్, రేవంత్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ నర్సింగ్ కళాశాల లో ఆదర్శవంతమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. కోర్సు ముగిసిన విద్యార్థినులు ప్రతి ఒక్కరు సేవను తమ అజెండాగా భావించాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో సేవకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. కోవిడ్ లాంటి విపత్కరమైన సమయంలో కూడా ప్రజలకు సేవ చేసిన ఘనత వైద్య ఆరోగ్యశాఖదని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆదర్శ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ యామిని కళాశాల యాజమాన్యం బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరద ముంపులో అవస్థలు పడుతున్నా పట్టించుకోరా ?

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని హమాలి కాలనీ వాసులు వరద ముంపు లో ఐదు రోజులుగా తీవ్రమైన అవస్థలు పడుతున్నారని, వరద నీటిని మళ్లించి తమ ఇబ్బందులను తొలగించడం తమ బాధ్యత కాదా అని హమాలి కాలనీవాసులు అధికార యంత్రాంగాన్ని నిలదీశారు. వరద నీటిని మళ్లించి తమ ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆందోళన కార్యక్రమానికి సిపిఎం, కాంగ్రెస్ పార్టీ తమ మద్దతు ప్రకటించారు. సిపిఎం మండల కార్యదర్శి ఎన్. మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వరద నీరు హమాలి కాలనీని చుట్టుముట్టిందని వాపోయారు. వరద నీరు కాలనీ చుట్టూ చేరుకోవడంతో ప్రజలు బయటికి రాని పరిస్థితి నెలకొందన్నారు. రాకపోకలు స్తంభించి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలోకి వరద నీరు చేరి అవస్థలు పడుతున్నామని, ముంపును నివారించి కాలనీవాసుల ఇబ్బందులు తొలగించాలని అధికారుల వద్ద మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే వరద నీటి మళ్ళించే చర్యలు చేపట్టాలని తహశీల్దార్ శ్రీనివాసులను డిమాండ్ చేశారు. సంబంధిత వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కౌశిక్, అనిల్, రుద్ర మూర్తి, కుమార్, సుధాకర్, లలిత, శారదా దేవి, సిపిఎం నాయకులు జ్ఞానమూర్తి, కుమ్మరి వెంకటేశులు, కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ, వజ్రకరూర్ మండల కన్వీనర్లు ఇంద్రావతి ఓబులేసు, పందికుంట శ్రీకాంత్ వర్మ, పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు అబ్బాస్, ఏపీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము తదితరులు పాల్గొన్నారు.





## అత్యంత వైభవంగా ప్రసన్న వెంకటరమణ స్వామి రథోత్సవం

### గోవిందా! గోవింద నామస్మరణతో మార్మోగిన దుర్గం పురవీధులు

**డి హీరేహాల్ (రాయదుర్గం), మేజర్ న్యూస్ :** కలియుగ ఆరాధ్య దైవంగా పిలవబడుతూ ప్రసిద్ధి గాంచిన ప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ప్రసన్న వెంకటరమణ స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణతో పట్టణంలోని తేర్ బజార్ నుండి వినాయక సర్కిల్ మీదుగా అభయాంజనేయ స్వామి బొడ్రాయి వరకు అత్యంత వైభవంగా అంగరంగా వైభవంగా మంగళ వాయిద్యాలతో మేళా తాళాలు రథోత్సవం ఘనంగా జరిగింది. రాయదుర్గం చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ ఎత్తున మరియు కర్ణాటక ప్రాంతాల నుండి వేలాదమంది భక్తుల మధ్య కోలాహలంతో అత్యంత వైభవంగా రథోత్సవం సాగింది. ఈ రథోత్సవానికి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్, వైయస్సార్ సిపి అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు విశ్వనాథ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌనీ ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోరాల శిల్ప తదితర భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున రాయదుర్గం చుట్టూ ప్రక్కల ప్రాంతాలే కాకుండా కర్ణాటక నుండి భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయదుర్గం సీఐలు శ్రీనివాసులు, ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ఫీజుల పట్టిక కనిపిస్తే ఒట్టు...

▸▸ మొదటి పేజీ తరువాయి

ఫీజుల పట్టిక ఏర్పాటు చేయకపోయినా.. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులకు మించి అధికంగా వసూలు చేసినా కఠిన చర్యలను తీసుకోవాల్సిన బాధ్యతలను విద్యాశాఖ అధికారులకు అప్పగించింది. మరి ఏ ఒక్క పాఠశాలలో అయినా.. ఫీజుల పట్టిక కనిపిస్తుందా.. ఫీజుల పట్టిక కనిపిస్తే ఒట్టు.. ఇక దాన్ని అమలు చేసే నాథుడెవ్వరు..? కఠిన చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారుల ఉదాసీనతే నారాయణ, భాష్యం, శ్రీ చైతన్య, ఎస్సార్, ట్రీయఎల్స్, రఘు సైనిక్ స్కూల్, ప్రసాద్, కేశవరెడ్డి తదితర ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల విద్యా దోపిడీకి అదునుగా మారిందని విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు.

### ఫీజుల పట్టికలో ఒకరేటు వీళ్ళు వసూలు చేసేది ఒకరేటు..



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే పది రేట్లు అక్రమంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వసూలు చేస్తున్నాయి. ఇదేమని అడిగితే ఒలింపియాడ్, టెక్నో, కో స్పార్క్, ఐపిఎల్, ఐకాన్ మెడికన్ అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి వాళ్ల ఉచ్చులోకి దింపుకుంటారు. ఈ దందా కొన్నేళ్ల నుంచి కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్య మాఫియాని కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఓసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర జయవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.

**బుర్రా జయవర్ధన్ రెడ్డి**
**రాష్ట్ర కార్యదర్శి,**
**ఓసీ విద్యార్థి సంఘం..**

### ఫీజుల పట్టికలను ఏర్పాటు చేయకపోతే ఉద్యమిస్తాం..

ప్రతి పాఠశాలలో ఫీజుల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిందే. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే అధికంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తే ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమి స్తాం. విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడాలి. అధికారుల నిర్లక్ష్యమే విద్యార్థుల తల్లిదండ్రుల పాలిట శాపంగా మారుతుంది. ఫీజుల పట్టిక ఏర్పాటు చేయని పాఠశాలల్లో అడ్మిషన్లు రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్ డిమాండ్ చేశారు.



**మధు ప్రసాద్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

### ప్రతి పాఠశాలలో ఫీజుల పట్టిక ఉండి తీరాల్సిందే..

ప్రతి పాఠశాలలో ఫీజుల పట్టిక ఉండి తీరాల్సిందే. అలాగే ఫీజుల పట్టికలోని ఫీజులను మాత్రమే వసూలు చేసే విధంగా ఆయా విద్యాసంస్థలకు సర్క్యులర్ పంపుతాం. ఫీజుల పట్టిక ఏర్పాటు చేయని పాఠశాలలపై డిఇఓ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

**డిప్యూటీ డిఇఓ శ్రీనివాస్..**



## పెన్నోహోబిలంలో ఉచిత వైద్య శిబిరం

### భక్తులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పి. వి అనికేత్, ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెన్నోహోబిలంలో డాక్టర్ అనికేత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఉచిత వైద్య శిబిరం 2024 మే 27 నుంచి 2024 మే 31 శుక్రవారం వరకు ఐదు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. భక్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సురక్షితమైన మంచినీరు తాగాలని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో ఉన్న అపరిశుభ్ర ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదని, తద్వారా వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని భక్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ గోవిందు, ఆరోగ్య సహాయకులు ఎం. నాగరాజు, ఏఎన్ఎం లు చంద్రకళ, వరలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## విత్తనపంపిణీని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ

**కూడేరు మేజర్ న్యూస్ :**

ఖరీఫ్ పంట సాగులో భాగంగా రైతులకు సబ్సిడీతో అందజేస్తున్న విత్తన వేరుశనగ పంపిణీ ని సోమవారం జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ కూడేరు రైతు భరోసా కేంద్రంలో పరిశీలించారు. రైతుల రిజిస్ట్రేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. విత్తన నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 900 మంది రైతులకు 1104 క్వింటాళ్ల రాయితీ వేరుశనగలు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ శైలజ, వీహెచ్ఎ సాజియా, ఎంపీ ఓ యాస్మిన్ పలువురు రైతులు పాల్గొన్నారు.



## టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధిగా పెనికిలపాటి శివకృష్ణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధిగా సింగనమల నియోజకవర్గం ఎల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామానికి చెందిన పెనికిలపాటి శివకృష్ణ ను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ నియమించారు. సోమవారం టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య చేతుల మీదుగా నియామ కవితలు అందించారు. టిడిపి బలోపేతానికి కృషి చేస్తానని శివకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో కురుబ సాధికార కమిటీ రాష్ట్ర డైరెక్టర్ కురబ నారాయణస్వామి, మల్లికార్జున నాయుడు, జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దన్న, చెరుకూరి సుధాకర్, శివ ప్రభాకర్ ముత్తు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి ఉచిత శిక్షణ శిబిరం సోమవారం 13వ రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులకు 8:00 నుండి 8:45 యోగ,8:45 నుండి 9:30 డ్రాయింగ్ కంపీటీషన్,9:30 నుండి 10:00 కథలు, పద్యాలు చెప్పడం, 10:00నుండి 10:10 విరామం, 10:10నుండి11:00 పుస్తక పఠనం,11:00 నుండి 11:30 డ్యాన్స్ రమేశ్ అకాడమీ ఆద్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయ గ్రంథాలయ అధికారి ఇంతియాజ్ అహమ్మద్, కావేరి, ముత్యాలమ్మ ఉజ్జినేస్వారి,తదితరులు పాల్గొన్నారు.55 మంది విద్యార్థులు హాజరయ్యారు. సమ్మర్ క్యాంపు లో రిసోస్పర్సన్స్‌గా వెంకటేషప్ప అనిల్ రమేష్, మహేష్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని నెహ్రూ వర్ధంతి



కదిరి, మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధాన మంత్రి నెహ్రూ వర్ధంతి సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు స్ కే కే ఖదబకష్ అసహ్రాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నెహ్రూ గాంధీ చిత్రపటం ఏర్పాటు చేసి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటం అమోఘం అని, ఆపై దేశానికి మొదటి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశంలో ప్రజా సంక్షేమానికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. నెహ్రూ గాంధీ సూచించిన బాటలో పయనిం చాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో పాల్గొన్న నాయ కులు నియోజవర్గ మైనార్టీ ఇన్చార్జ్ అల్లాబకాష్, అధ్యక్షురాలు నీలోఫర్, మైనార్టీ ఉపాధ్యక్షుడు బావ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఇర్ఫాన్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తలుపుల, మేజర్ న్యూస్ : కదిరి కుటాగుళ్ళ వద్ద నున్న 132 కెవి విద్యుత్ సబ్స్టేషన్ లో బి పేస్ మరమ్మత్తులు కారణంగా నేడు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ శివతేజ తెలిపారు. మండ లంలో విద్యుత్ సప్లై ఉండదని, విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## నేడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను నేడు కదిరి పట్టణంలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ స్వగృహంలో నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ తెలిపారు. వేడుకలకు టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## జల్లిపల్లిలో సీఐ గ్రామసభ

**కూడేరు, మేజర్ న్యూస్** : ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాల మేరకు కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాముడు తన సిబ్బందితో పటిష్ట ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామంలో ఆయన పర్యటించి గ్రామ పెద్దలు ప్రజలతో గ్రామసభ నిర్వహించారు. కౌంటింగ్ నేపథ్యంలో ఎవరు ఎలాంటి అల్లర్లకు పాల్పడకూడదని, పోలీస్ ఆంక్షలు పాటించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని సీఐ శివరాముడు హెచ్చరించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ు సూచించారు.



# ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే కౌంటింగ్ ప్రక్రియ

### – జిల్లా కలెక్టర్, ఎస్పీలు హెచ్చరిక




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** జూన్ నెల 4వ తేదీన హిందూపురం సమీపంలో బిట్ కళాశాల, లేపాక్షి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు అన్ని విధాలా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ మాధవరెడ్డి తో కలిసి ఓట్ల లెక్కింపు విషయమై హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం, 6 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి కౌంటింగ్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో పోలింగ్ రోజున కొన్ని చెదురు మదురు సంఘటనలు మినహా ప్రతి ఒక్కరి సమిష్టి కృషితో ఈనెల 13న జిల్లాలో జరిగిన ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా జిల్లాలో 84.70% పోలింగ్ నమోదయిందన్నారు. మొత్తం 16,56,775 మంది ఓటర్లు కాగా ఇందులో 14,03,250 మంది ఓటర్లు1852 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. అలాగే ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి 17,584 మంది ఓట్లు వేశారని, వారం 12 డి ద్వారా 2507 మంది కాగా మొత్తం 20,091 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ నెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకే మొదలవుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పర్య రక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలులోఎలాంటి హింసాత్మక సంఘటనలు, గొడవలకు పాల్పడవద్దని కలెక్టర్ తెలిపారు.

మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని, అనంతరం 6 నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లలో ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి అయిన తన కౌంటింగ్ హాలు వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు లేపాక్షి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉదయం 8 గంటలకే కౌంటింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు.

జిల్లావ్యాప్తంగా ఎన్నికల కౌంటింగ్ రోజున విడిగా పెట్రోల్ ఇవ్వకుండా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తరఫున సంబంధిత పెట్రోల్ బంకుల యాజమాన్యానికి నోటీసులు జారీ కూడా అయినట్లు తెలిపారు. ఈ విషయాలన్నీ కూడా అభ్యర్థులు వారి అనుచరులకు, కార్యకర్తలకు, చివరి వ్యక్తి దాకా వెళ్లేలా ముందుగా తెలియజేయాలని ఎస్పి సూచించారు. ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి పోటీలో ఉన్న అభ్యర్థి బీకే పార్థసారథి, వైయస్సార్సీపి తరఫున వేణుగోపాల్ రెడ్డి, ఇండియన్ కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థి సమద్ షాహిన్, బహుజన సమాజ్ పార్టీ తరఫున భాగ్య, సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా తరఫున రమేష్, ఆర్ఎస్పీ పార్టీ తరఫున శ్రీనివాసులు, నవ క్రాంతి పార్టీ తరఫున ధనుంజయ , కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్ లు పాల్గొన్నారు.

# ఐదవ తరగతిలో మిగులు సీట్లకు 29న కౌన్సెలింగ్

### – అంబేద్కర్ గురుకులాల ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ

అనంతపురము రూరల్ రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో మొదటి, రెండవ విడత కౌన్సిలింగ్ తరువాత కూడా మిగిలిన సీట్ల భర్తీకి బ్రాగ్ సెట్ -2024 పరీక్షల్లో ప్రతిభ ఆధారంగా ఈనెల 31న కురుగుంట గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహించి సీట్ల భర్తీ చేయనున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో బాలురకు 26 ఖాళీలు, బాలికలకు 13 ఖాళీ సీట్లు ఉన్నాయని, ఈ సీట్లను 1:3 నిష్పత్తిలో భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. 5వ తరగతిలో బాలురకు ఎస్సీ కేటగిరిలో 22 నుంచి 20 మార్కుల వరకు, జెండర్ ర్యాంకు 7133 నుంచి 7936వరకు, ఎస్సీ కెటగిరిలో 30 మార్కులకు, జెండర్ ర్యాంకు 3375 నుంచి 3435 వరకు, బీసీ కేటగిరిలో 47 మార్కులకు ,జెండర్ ర్యాంకు 54 నుంచి 71 వరకు, ఓసి కేటగిరిలో 46 మార్కులు, జెండర్ ర్యాంకు 111 నుంచి 117 పొందిన విద్యార్థులు కౌన్సిలింగ్‌కు పిలిచినట్లు తెలిపారు. 5వ తరగతిలో ఎస్సీ కేటగిరిలో 21 మార్కుల నుంచి జెండర్ ర్యాంకు 9711 నుంచి 9778వరకు, బీసీ కేటగిరిలో 44 నుంచి 43 మార్కుల వరకు, జెండర్ ర్యాంకు 201 నుంచి 308 వరకు, ఓసి కేటగిరిలో 45 నుంచి 44 మార్కుల వరకు, జెండర్ ర్యాంకు 171 నుంచి 211 వరకు పొందిన బాలికలకు ఈనెల 29 కురుగుంట గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మార్కుల ఆధారంగా ఎంపికైన విద్యార్థుల తల్లితండ్రుల సెల్‌ఫోన్లకు సమాచారం అందించడం జరిగిందని, సమాచారం అందుకున్న విద్యార్థులు ఈనెల 29న కౌన్సిలింగ్‌కు మెరిట్‌కార్డు, నాల్గవ తరగతి స్టడీ, ఆధార్‌కార్డు, కుల, ఆధాయ ధృవీకరణ పత్రము జిరాక్స్ కాఫీలతో హాజరు కావాలని తెలిపారు. 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నందున కౌన్సిలింగ్‌కు హాజరైనవారందరికి సీటు గ్యారెంటీ లేదని జిల్లా సమ్వయ అధికారి తెలిపారు.

**ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగులు సీట్లకు 31న కౌన్సిలింగ్**

ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో కూడా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఖాళీ సీట్లకు ఈనెల 31న కురుగుంట గురుకుల పాఠశాలల్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో బాలురకు 14 సీట్లు, బాలికలకు 19 సీట్లు ఖాళీలు ఉన్నాయని, ఈ సీట్లను 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వహించి ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఓసీ కేటగిరిల వారిగా బ్రాగ్ సెట్ పరీక్షలో మార్కులు, జెండర్ ర్యాంకు ఆధారంగా సీట్లు భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఎంపికైన విద్యార్థుల తల్లితండ్రుల ఫోన్లకు సమాచారం అందించినట్లు తెలిపారు. 31న ఉదయం 9 గంటలకు కురుగుంట గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని, ఎంపికైన విద్యార్థులు మెరిట్‌కార్డు, పదవ తరగతి మార్కుల మెమో, స్టడీ, ఆధార్‌కార్డు, కుల ఆధాయ ధృవీకరణపత్రం జిరాక్స్ కాఫీలతో హాజరు కావాలని తెలిపారు. ఖాళీ సీట్లను 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నందున వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు సీటు గ్యారెంటీ లేదని తెలిపారు. ఏవైనా సందేహాలుంటే దగ్గరలో అంబేద్కర్ గురుకుల పాఠశాల, జిల్లా డీసీవో కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# అండర్-19 జిల్లా జట్టుకు తాడిపత్రి క్రీడాకారులు ఎంపిక

**తాడిపత్రి మేజర్ న్యూస్:** జిల్లా జట్టుకు తాడిపత్రికి చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారు. అనంతపురంలో జరిగిన ప్రాబబ్స్ మ్యాచ్ లో తాడపత్రి కి చెందిన అతికారి జయంత్ కృష్ణ, తన్వీర్ జమాల్, చెన్నకేశవరెడ్డి, అత్యంత ప్రతిభ కనబరిచి అండర్-19 జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరు మే 28 నుంచి జూన్ 3 వరకు అనంతపురంలో జరిగే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ అండర్ -19 అంతర్ జిల్లాల టోర్నమెంట్లలో పాల్గొంటున్నారు. వీరి ఎంపిక పట్ల, ఏటీఎల్ లలితమ్మ, సీనియర్ కోచ్ సాదిక్ వలి, ఆర్ డి టి క్రికెట్ కోచ్ భార్గవ్ , సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.



# డ్రైవింగ్ లైసెన్సులను ఆర్టీవో ఆఫీస్ నుంచే జారీ చేయాలి

**- ట్రాన్స్ పోర్టు జిల్లా ప్రధాన కార్యదర్శి పెడబల్లి బాబా**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణం సిఐటియు కార్యాలయంలో ట్రాన్స్ ఫోర్ట్ రంగం జిల్లా ప్రధాన కార్యదర్శి పెడపల్లి బాబా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 1 నుండి ప్రైవేట్ సంస్థల ద్వారా డ్రైవింగ్ లైసెన్సులను ఇవ్వాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలను ప్రవేశపరం చేయాలనే నిజములో భాగంగా ట్రాన్స్పోర్ట్ రంగానికి గుండెకాయగా ఉండే ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తూ ప్రజల భద్రత రిత్యా డ్రైవింగ్ లైసెన్స్ ను జారీ చేసే సందర్భంలో అనేక కొలమానాలతో ఎడ్యూకేట్ చేసే విధానాన్ని తుంగలో తొక్కి ప్రైవేట్ సంస్థలకు డ్రైవింగ్ లైసెన్సులను ఇచ్చే అనుమతి (2024 జూన్ 1 నుండి) నిర్ణయాన్ని సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రాణాలకు సంబంధం కలిగి ఉన్న డ్రైవింగ్ లైసెన్స్ లోనూ డబ్బే కొలమానంగా బాధ్యత రహితంగా ఉండే ప్రైవేట్ సంస్థలకు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేసే అవకాశాన్ని కల్పించడం అంటే ప్రజల భద్రతకు ప్రాణాలకు కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ఈ నిర్ణయం ద్వారా తెలుస్తుంది. అదేవిధంగా ఆర్టీవో ఆఫీస్ నిర్వహణలో కీలకమైన డ్రైవింగ్ లైసెన్సుల మంజూరు ప్రభుత్వానికి పెద్ద ఆదాయ వనరుగా ఉంది డ్రైవింగ్ లైసెన్సులను ఆర్టీవో ఆఫీసుల నుండి తొలగిస్తే ఆర్టీవో ఆఫీసులో నష్టాల్లోకి వెళ్తుంది. తద్వారా పూర్తిగా ప్రస్తుత ట్రాన్స్ పోర్ట్ రంగం సర్వీసులను ప్రైవేటుపరం చేయాలని దుర్మార్గ ఆలోచన ప్రభుత్వం చేస్తుంది తద్వారా ప్రజల పైన ట్యాక్స్ల రూపంలో భారాలు పడతాయి కావున ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ఆర్టీవో కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, మా భాష, ఆటో యూనియన్ నాయకులు తిప్పన్నా, నాగప్ప, షరీఫ్, రాజగోపాల్, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మాసికా మహోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం వానవోలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మాసికా మహోత్సవం నిర్వహించడం జరిగింది. మే 21 నుండి వారం రోజుల పాటు దేశ వ్యాప్తంగా జరుగుతున్న మాసికా మహోత్సవం వానవోలు గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ మహిళలకు ఈ కార్యక్రమం ప్రత్యేకమైనదని, నెల నెలా వచ్చే ప్రకృతి సహజమైన రుతుక్రమం గురించిన అపోహాలను దూరం చేస్తూ, దానిపట్ల అవగాహన కల్పించడమే ఈ మాసిక మహోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. రుతుక్రమం, పీరియడ్స్, నెలసరి పేరేదైనా మహిళల పాలిట ఇది పెద్ద సమస్య, చదువుకున్న మహిళలకు దీని పైన అవగాహన వుంది కానీ, గ్రామీణ ప్రాంతాలలో సరియైన అవగాహన లేక ఎన్నో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందువలన ఈ కార్యక్రమంలో నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, మూఢనమ్మకాలు, దాని పైన వున్న అపోహాలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, శోభ, అంగన్వాడీ హెల్పర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక కేంద్రంలో

## గొడవపై విచారణ చేపట్టిన జిల్లా అధికారులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 7వ తేదిన అక్కడ పనిచేస్తున్న బి గౌతమి (ఎంఎల్హెచ్పి), వి ఆషా గొడవపడిన విషయాలు, సంఘటనలపై సోమవారం జిల్లా నుండి ఎన్క్వైరీ ఆఫీసర్గా డాక్టరు శ్రీనివాసరెడ్డి రావడం జరిగింది. వైద్యాధికారిని, సూపర్వైజర్ స్టాఫ్ను, ఎఎన్ఎంఎస్, ఆశా, ఎంఎల్హెచ్పిలను వేర్వేరుగా జరిగిన సంఘటనలపై అభిప్రాయాలను వ్రాత పూర్వకంగా స్వీకరిం చారు. ఐదు లేక ఏడు రోజుల లోపల నివేదిక పై అధికారులకు పంపి; తరువాత నివేదిక తయారు చేస్తామని వైద్యాధికారిణి డా శృతికి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా. మంజు వాణి ఎన్క్వైరీ ఆఫీసర్గా డా. శ్రీనివాసరెడ్డిలను పంపడం జరిగింది.

## హ్యాండ్ బ్యాగ్ ప్రింటింగ్ ట్రైనింగ్ శిక్షణ ప్రారంభం



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలో వర్డ్ సంస్థ అధ్యక్షురాలు పి. యశోద ఆధ్వర్యంలో సోమవారం నాబార్డ్ సంస్థ సహకారంతో హ్యాండ్ బ్యాగ్ ప్రింటింగ్ శిక్షణను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నాబార్డ్ ఏజీఎం కే అనురాధ హాజరై శిక్షణను ప్రారంభించారు. మూడు బ్యాచ్లుగా శిక్షణ ఇవ్వడం జరుగు తుందని, ఒక్కో బ్యాచ్లో 30 మంది మహిళలకు వీటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కూడా ఇప్పించడం జరుగుతుందని పేర్కొ న్నారు. అలాగే శిక్షణ లో పాల్గొన్న ప్రతి మహిళకు ట్రైనింగ్ సర్టిఫికెట్ సైతం అంద జేస్తామని తెలిపారు. ఎస్ హెచ్ జి హెచ్ మహిళలు శిక్షణను ఉపయోగిం చుకోవాలని కోరారు. శిక్షణ పొందిన వారికి శుభశ్రీ శారీ ప్రింటింగ్ యూనిట్ నందు ఉపాధ్యాయ అవకాశాలు సైతం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింటింగ్ మాస్టర్ నరసింహులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు శిక్షణ



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** విద్యా సంవత్సరం 2024-25 కు పాఠశాలలు జూన్ 12 నా పునః ప్రారంభం అవుతు న్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కార్యాలయం నందు సోమవారం మధ్యాహ్న భోజన నిర్వహికులకు కుక్ కం హెల్పర్స్ కు ట్రైనింగ్, కుకింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ పి రంగమ్మ మరియు మండల విద్యాధికారులు సి రామ గోవిందరెడ్డి, వై నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ

# పనుల పరిశీలన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని వడిగేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వడిగేపల్లి, పులగూర్లపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం పరిశీలించి కూలీలకు ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పులగూర్లపల్లి గ్రామ ఉపాధి కూలీలు మాట్లాడుతూ గత 7 వారాల నుండి పనిచేస్తున్నామని ఇప్పటివరకు ఒక్క పేస్లిప్ కూడా ఇవ్వలేదని ఉన్నతాధికారులు చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. వారం రోజులు పని చేస్తే కేవలం రూ.200లు నుండి రూ.250లు మాత్రమే కూలి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొలతల సమయంలో టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్ అవమానకరంగా, అసభ్య పదజాలంతో దూషించి వివక్ష చూపిస్తారని తమ బాధను వ్యక్తం చేశారు. నీళ్లు బిల్లు పనిముట్ల బిల్లు ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాలు అవుతున్న ఒక్కరికి ఒక్క పని ముట్టు ఇవ్వలేదని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఫోన్ సంభాషణ ద్వారా టెక్నికల్ అసిస్టెంట్ దృష్టికి కూలీల చెప్పిన సమస్యలను తీసుకెళ్లడం జరిగింది. టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్ కూలీలు పనే చేయడం లేదని నిర్లక్ష్యపు సమాధానం చెప్పారు. పే స్లిప్పులకు సంబంధించి బకాయి ఉన్న అన్ని స్లిప్పులు రెండు రోజుల్లో ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు స్వర్ణలత, ఉపాధి కూలీలు రమేష్, బషీర్, సుజాత, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాలతో అనంతపురం నగరంలోని నాలుగు పోలీసు స్టేషన్ల పరిధిలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు సమస్యాత్మక కాలనీలు, ప్రాంతాలలో కొనసాగిన కవాతు కొనసాగింది.

**ఫ్లాగ్ మార్చ్ కొనసాగిన ప్రాంతాలు :**

జిల్లా కేంద్రంలోని ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని నవోదయకాలనీ, బుడ్డప్పనగర్, అశోక్ నగర్, సంగమేష్ సర్కిల్, మరువకొమ్మకాలనీ, అంబేద్కర్ నగర్ ... టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని విద్యుత్ నగర్ , హమాలీ కాలనీ, సెవెన్ హిల్స్ కాలనీ, రాజీవ్ పార్క్ ఏరియా, సప్తగిరి సర్కిల్, సాయినగర్ 1 నుండీ 6 క్రాస్ లు, ఓబుళదేవనగర్, జీసస్ నగర్ ... త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీనివాసనగర్ , రెవెన్యూ కాలనీ, ఎర్రనేలకొట్టాల, షిర్డీనగర్లలో మరియు 4 పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో కొనసాగింది. అనంతపురంలో 1,2,3,4 పోలీసు అధికారు, సిబ్బంది మరియు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్

# నిబంధనలను పాటించాలి

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్:** అధికారులు ,రాజకీయ నాయకులు, పత్రికా ప్రతినిధులు, సిబ్బంది, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను ఉల్లంఘించి రాదని వారు నియమ నిబంధనలు పాటించాలని వాటిని అతిక్రమిస్తే చట్టరీత్యా శిక్షార్హులు అవుతారని పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. ఆమె సోమవారం ఆర్డీవో కార్యాలయంలో, సార్వత్రిక ఎన్నికలలో పోటీచేసిన రాజకీయ పార్టీ నాయకులకు, సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు కౌంటింగ్ ఏజంట్ల ను నియమించాలని స్ట్రాంగ్ రూము విజిట్ ఉదయము 10.00 నుండి 11.00 గంటలకు మధ్యాహ్నం 3గంటల నుండి నాలుగు గంటల వరకు అనుమతి కలదని, కౌంటింగ్ హాల్ నందు సెల్ ఫోన్లు నిషిద్ధం మని తెలిపారు. ఈ సమావేశమునకు తెలుగుదేశం పార్టీ తరపున శ్రీరామి రెడ్డి ,బిఎస్పి గోవిందప్ప, వైయస్సార్సీపి అడ్వకేట్ నాగమల్లేశ్వర్ రెడ్డి, బీసీవై పార్టీ రామాంజనేయులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఖురాన్, అబ్దుల్ ,వెంకటేష్, వేణుగోపాల్ ,గోవర్ధన్, మోపిరి సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.





## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిపిఎమ్ఓ

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిపిఎమ్ఓ డాక్టర్ కేసి కుల్లాయప్ప నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం ఈ హెచ్ ఆర్ (ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్) తప్పకుండా కలిగి ఉండేటట్లు చూడాలని ప్రతి పేషెంట్ ను ఈ హెచ్ ఆర్ చేయాలని తెలిపారు. ఏబిహెచ్ఎ ఐ డి , ఈహెచ్ ఆర్ నమోదు వలన పేషెంట్ ఏ డాక్టర్ వద్దకు వెళ్లి నంబర్ చెప్పిన దాని ద్వారా అతని ఆరోగ్య పరిస్థితి డాక్టర్ తెలుసుకొని తగు చికిత్స చేయుటకు సులువు అవుతుందన్నారు. అనవసర సమయము మరియు పరీక్షలు తప్పులని తెలిపారు. పేషంట్ అపస్మానిక స్థితిలో ఉన్నా కూడా బయోమెట్రిక్ అంతటికేషన్ ద్వారా అతని పూర్వపు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని తగు చికిత్స చేయుటకు వీలుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ జోష్ణ, డాక్టర్ మునిచంద్రిక, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సీనియర్ అసిస్టెంట్ జిగును, స్టాఫ్ నర్స్ పద్మావతి, ల్యాబ్ టెక్నీషియన్ సునీత పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎంపీడీవో



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వివిధ రకాల ప్రభుత్వ సేవలు పొందడానికి, తాము ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి సచివాల యాలను సందర్శించి ప్రజలకు సచివాలయ సిబ్బంది అందుబా టులో ఉండాలని, అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎంపీడీవో జీఎం ఎస్ రెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించా రు. సోమవారం మండల పరిధిలోని సంకేపల్లి గ్రామ సచివా లయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. కార్యాల యంలో ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ నిమిత్తం ప్రభుత్వం సబ్సిడీ ధరలపై అందిస్తున్న విత్తన వేరుశనగ పంపిణీ గురించి వివరాలను సేకరించారు.

## గుండెపోటుతో పారిశ్రామికవేత్త మృతి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రముఖ పారి శ్రామిక వేత్త పడుచురి హరినాథ్ గుండెపోటు తో బెంగుళూరు ఆసు పత్రిలో మృతి చెంది నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్ని సంవత్స రాలుగా మిల్లు ను స్థాపించి కొన్ని వందల కుటుంబాలుకు ఉపాధి కల్పిస్తున్నారు. ఆపద లో ఉన్న వారికి అండగా నిలుస్తూ.. తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. ఎవరినీ నొప్పించని అజాత శత్రు వు నేడు మన మధ్యన లేక పోవ డం చాలా బాధాకరం అని పలు వురు కన్నీటి పర్యంతమయ్యా రు. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని పలువురు ప్రార్థించారు.

## ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య..

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి రూరల్ మండల కేంద్రంలోని వీరజిన్నయ్య పల్లి గ్రామంలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగు చూసింది. సోమవారం స్థానికులు బంధువులు తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వడ్డే విష్ణువర్ధన్ (19) అనంతపురంలోని పీవీకేకే కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడని, వేసవి సెలవులు కావడంతో గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటున్నాడన్నారు. అయితే అతని తండ్రి వడ్డే రాజేష్ మద్యానికి బానిస అయ్యాడని తీవ్ర మనస్థాపం చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై పుట్టపర్తి రూరల్ పోలీసు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని సేవ పరీక్షల నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణ లో తెలియాల్సి ఉంది.



# రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి

### - ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పకృతి వైపరీత్యాలు, వరుసవ కరవులు, పంట గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టపోతున్న అనంత రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం 90శాతం సబ్సిడితో విత్తనాలను సరఫరా చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల వ్యవసాయాధికారులకు రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మరో వారం రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంద ని, అరకొరగా వర్షాలు పడుతున్నాయని, రైతులకు అవసరమైన విత్తనాలు సరఫరా ప్రభుత్వం నామమాత్రపు చర్యలు చేపట్టిందన్నారు. పూర్తిస్థాయిలో రైతాంగానికి అవసరమైన పచ్చి రొట్టె విత్తనాలతో పాటు మినుము, పెసర ,నువ్వులు, వేరుశనగ, వరి ,కంది తదితర పంటల విత్తనాలు సరఫరా చేయలేదన్నారు. రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను అందు బాటులో ఉంచి 90శాతం సబ్సిడి పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధనుంజయ, నాగేష్ ,వెంకట్రాముడు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని నెహ్రూ వర్ధంతి



కదిరి, మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధాన మంత్రి నెహ్రూ వర్ధంతి సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు స్ కే కే ఖదబకష్ అసహ్రాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నెహ్రూ గాంధీ చిత్రపటం ఏర్పాటు చేసి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటం అమోఘం అని, ఆపై దేశానికి మొదటి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశంలో ప్రజా సంక్షేమానికి విశేషంగా కృషి చేశారని కొని యాడారు. నెహ్రూ గాంధీ సూచించిన బాటలో పయనిం చాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయ కులు నియోజవర్గ మైనార్టీ ఇన్చార్జ్ అల్లాబకాష్, అధ్య క్షురాలు నీలోఫర్, మైనార్టీ ఉపాధ్యక్షుడు బావ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఇర్ఫాన్, బాబ్జాన్ పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లల గుర్తింపు సర్వే..



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలో దివ్యంగా పిల్లలు గుర్తింపు సర్వేను సోమవారం ప్రత్యేక ఉపాధ్యాయులు నరసింహుడు, వినయ్ లు నిర్వహించారు. వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ప్రాజెక్టు డైరెక్టర్ అదేశాలు మేరకు సహి త విద్యా సమన్వయ కర్త ఆనంద్ బాబు, మండల విద్యాధికా రులు తిరుపాల్ నాయక్, చెన్న కేశవ కుమార్ నేతృత్వంలో జూన్ 11 వరకు 0-18లోపు దివ్యాంగ పిల్లలను గుర్తించడం, బడి బయట పిల్లలను గుర్తించి తిరిగి బడికి పంపడం, పిల్లల ఇంటి కి వెళ్లి తల్లిదండ్రుల ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు నమోదు చేసుకొని సమగ్ర శిక్షా ద్వారా అందించే లబ్ధిని వివరిస్తున్నామని తెలిపారు. 6సంవత్సరాలులోపు దివ్యాంగ పిల్లలును బడిలో చేర్పించుటకు 9502 772336, 829701 2001 కు సంప్రదించాలన్నారు.

## ఆర్గానిక్ వ్యవసాయమే అత్యుత్తమం...

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ ఎంతో మందిని స్ఫూ ర్తినిచ్చిన ప్రకృతి వనం ప్రసాద్ ను సోమవారం బిజెపి ఆర్గానిక్ వ్యవ సాయ స్టేట్ సెల్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి, యువ నాయకులు సురేష్ కలిశారు. రాష్ట్రంలో ఆర్గానిక్ వ్యవసాయం పెంచేందుకు బిజెపి చేస్తున్న కృషికి సహకరించాలని శరత్ కుమార్ రెడ్డి కోరారు. రైతులకు తన వంతు సూచనలు సలహాలు ఇచ్చేందుకు తాను నిరంతరం అందుబాటులో ఉంటారని ప్రకృతి వనం ప్రసాద్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మదనపల్లి సమీపంలో ప్రకృతి వనంలో ప్రసాద్ చేస్తు న్న ఆర్గానిక్ వ్యవసాయం, ఉత్పత్తుల తయారీ యూనిట్లను శరత్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ వ్యవసాయంలో రసాయన ఎరువులు అధికంగా వాడడంతో భూసారం నశించిపోయి దిగుబడి తక్కువగా వస్తున్నది అని తద్వారా వ్యవసాయంలో నష్టాలు వస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులు వేల రూపా యలు వెచ్చించి అధిక దిగుబడి కోసం రసాయనాలు ఎక్కువగా వాడడం తో పంటలు సరైన ధరలకు అమ్ము డుపోక నష్టాలు వస్తు న్నాయని తెలిపారు. వీటికి పరిష్కారం రైతు లు ప్రకృతి వ్యవసాయాన్ని తక్కువ ఖర్చుతో చేసుకోవా లన్నారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రకృతి వ్యవ సాయం పండించిన పంటలు ప్రజల వాడ డం కారణంగా ప్రజల్లో కూడా విపరీతమైన అనారోగ్యాలు గురవుతున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయం మాత్రమే ఈ సమాజానికి శ్రేయస్కారమని రైతులందరూ ఈ వ్యవసాయం వైపు రావాలి అని ముఖ్యంగా యువ రైతులు చదువుకు న్నటువంటి వారు వీటిని ప్రోత్సహించా లని పిలుపునిచ్చారు.

## అక్కదేవతలకు ప్రత్యేక పూజలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని దాది రెడ్డిపల్లి గ్రామ సమీ పంలోని సోమా మతి నది ఒడ్డున వెలసిన శ్రీ ఆక్క దేవతల ఆల యంలో సోమవారం అక్కదేవతలకు గౌరీ బిదనూరుకు చెందిన చలపతి,రెడ్డమ్మ దంపతులు ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రతి సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరుగుతుందని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. అమ్మ వార్ల దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా.. చలపతి రెడ్డమ్మ దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ పూజారి వెంకటేష్ తెలిపారు.







## ఐరావత వాహనంపై విహరించిన లక్ష్మీనరసింహుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బహుళ చవితి సోమవారం రాత్రి లక్ష్మీనరసింహుడు ఐరావత వాహనంపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకా నాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఉదయాన్నే స్వామి మూలమూర్తికి మహాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి సాయంత్రం శ్రీదేవి, భూదేవి, సమేత లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించారు. భాజా భజంత్రీల నడుమ శ్రీవారి ఉత్సవమూర్తులను ఊరేగింపు గా తీసుకెళ్లి దిగువున ఐరావత వాహనంపై కొలువు దీర్చారు. తదనంతరం ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని ఆలయ పురవీధుల వెంబడి ఊరేగించారు.

లక్ష్మీనరసింహుడు ఐరావత వాహ నంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. మం డలంలోని పెద్ద ముష్టూర్ గ్రామానికి చెందిన నెట్టెం వంశీయులు ఐరావత వాహనోత్సవానికి ఉభ య దాతలుగా వ్యవహరించారు. అంత కొమ్ముసుపు ఉద యం స్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సనాతన హైందవ సాంప్రదాయంలో సూర్యారాధనకు విశేషమైన ప్రాధాన్యత ఉంది.

ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుని ఆది మధ్యంతర హితుడిగా చేరుకుం టారు. సూర్యారాధన వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుందని పురాణాలు ఘోషిస్తున్నాయి. సూర్య ప్రభ వాహనంలో ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సకల రోగాలు తొలగి సంపూర్ణ ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ బీఫార్మసీ ఫలితాలు విడుదల

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో ఏప్రెల్ నెలలో నిర్వహించిన బీ.ఫార్మసీ ఒకటవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ ( ఆర్ 23) రెగ్యులర్, బీ.ఫార్మసీ ఒకటవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ బీ.ఫార్మసీ ఒకటవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19) (ఆర్ 15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం వెబ్ సైట్ www.jntua.ac.inను సంప్రదించాలని తెలిపారు.

## టిడిపి నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన కందికుంట

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు భాస్కర్ నాయక్ కుమారుడు వినోద్ నాయక్ దంప తులను సోమవారం కదిరి నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పరామ ర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట అడిగి తెలుసుకోవడంతో పాటు సహాయ సహకారాలు అందిస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, మాజీ సర్పంచ్ గోవిందు, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూ షణ, క్లస్టర్ ఇంచార్జి పీజీ మల్లికార్జున, సర్పంచ్ భర్త బుగిడే చంద్ర, మల్లెపూల రవి, జనసేన సీనియర్ నాయకులు కొట్టి కుమార్, జనసేన మండల కన్వీనర్ కె.వి.రమణ, శంకర్ నాథ్ కొట్టి కిషోర్, బూత్ కన్వీనర్లు సుబ్బయ్య, వెంకట రమణ,శంకరప్ప, ఉత్తన్న నాయక్, శ్రీరామ నాయక్, మీ రాశి వేమనారయణ, వాల్మీకి అశోక్, శ్రీనివాసులు, వేణు గోపాల్ నాయుడు, కోటిరెడ్డి, పెద్ద రెడ్డప్ప, పూజారి కిష్టన్న, దారం భాస్కర, వెంకట్ రెడ్డి, తిమ్మరాజు, కిషోర్ గౌడ్, వీర గంగలు, శేషు, నాగార్జున, వెంకటేష్, భాస్కర్ నాయక్, మహబూబ్ బాషా చిన్నప్ప, పలవర శ్రీకాంత్, పిజి శ్రీనివాసులు, వెంకట నారాయణ, కుమార్ స్వామి రెడ్డి, బాలాజీ నాయక్, శివ, గంగులప్ప, నరసింహులు, ఓబులేసు, శంకర్, నరేష్, గౌనూరి వీరగంగలు, ధన రాజు, తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే స్టేషన్ పరిసరాలను అపరిశుభ్రం చేస్తే చర్యలు
### – ఆర్పిఎఫ్ఏఎస్ఐ వెంకటరావు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే స్థానిక రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారాలు, వ్యర్థా లను వేసే వారిపై తమ చర్యలు తీసుకుం టామని ధర్మవరం ఆర్పిఎఫ్ ఏఎస్ఐ వెంకటరావు హెచ్చరిం చారు. నిత్యం ప్రయాణి కులతో రద్దీగా ఉండే రైల్వే స్టేషన్, వాటి చుట్టుపక్క ప్రాంతా లలో వ్యర్థాలు, చెత్తా చెదారాలను వేయడం, నివాస గృహాలకు చెందిన మురుగునీరు స్టేషన్ ప్రాంతంలో నిలువ చేరడం వలన ఆ ప్రాంతం దుర్గంధ భరితంగా మారిందని, చెత్తాచెదారాలు పేరుకు పోవడం వలన విష కీటకాలు సంచరిస్తున్నా యని, తద్వారా స్టేషన్ పరిస రాలు పరిశు భ్రతను కోల్పోయి ప్రయాణి కులు ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందా యన్నారు. ఉన్నతాధి కారుల ఆదేశాల మేర కు స్టేషన్ పరిసర ప్రాంతాలలో నిలువ చేరిన చెత్తాచెదా రాలను, మురుగు నీటిని పరిశీలించడం జరిగిందన్నారు. స్టేషన్ ప్రాంతాలలో చెత్తాచె దారాలు వేసిన వారిని గుర్తించి నలుగురిపై అపరాధ రుసుము వేయడం జరిగిందన్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకొనేం దుకు చేపట్టాల్సిన చర్యలపై స్థానికులకు అవగాహన కల్పిస్తా మన్నారు. అలాగే అపరిశుభ్రత నిరోధిం చడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. స్టేషన్ సమీపంలోని నివాస గృహాలకు చెందిన మురుగునీరు స్టేషన్ పరిసర ప్రాంతాలలో నిల్వ కారణంగా ఆ ప్రాంతం దుర్గంధ భరితంగా మారిందన్నారు. స్థానిక తోపుడు బండ్లు వ్యాపారులు మిగిలి పోయిన వివిధ రకాల కాయలను, వ్యర్థాలను స్టేషన్ పరిసర ప్రాంతాలలో వేయ కుండా నిరోధించేలా చర్యలు చేపట్టాలని పోలీసులకు, పంచాయతీ అధికారు లకు తెలియజేయడం జరిగింద న్నారు. ని త్యం ప్రయాణికుల రాకపోకలతో సంద డిగా ఉండే రైల్వే స్టేషన్, వాటి పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం అందిం చాలన్నారు. ఎవరైనా చెత్తాచెదారాలు వేయ డానికి ప్రయత్నించిన అడ్డుకోవాలని, వారు నిర్లక్ష్యం వహించిన తమ దృష్టికి తేవాలని ఆయన కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు,
యల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు,
పెద్దవడుగూరు, యాడికి.

## మహిమాన్వితురాలు చిన్నమ్మ దేవత
### – కొనసాగుతున్న అమ్మవారి ఉత్సవాలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వంకర కుంట సమీ పాన వెలిసిన పసిబాల చిన్నమ్మ పరుస ఉత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏలువ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు పూజా రుల ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా కార్యక్ర మాన్ని నిర్వహించారు. బసిరెడ్డిపల్లి గ్రామం నుంచి వంకరకుంట సమీప బావులలో అమ్మవారి ఆభరణాల పెట్టెను తీసుకొచ్చారు. సాయంత్రం అమ్మవారి మూలవిరాట్ కు ఆభ రణాలను అలంకరించి పూజల నిర్వహించారు. అందులో భాగం గానే అనేక గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి అమ్మవారి ఆభరణాల పెట్టెను చూడడం కోసం భారీ సంఖ్యలో రావడం జరిగింది. అమ్మవారి పెట్టె ముట్టుకున్నట్లయితే సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని, అదే విధంగా కోరుకున్న కోరి కలను అమ్మవారి తీర్చుతారని అమ్మవారి భక్తుల ప్రగాఢ నమ్మకంగా ప్రజల్లో ఉంది. రెండు రోజులుగా అమ్మవారు ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగు తున్నాయి.





# రమాబాయి అంబేద్కర్‌కు నివాళులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : మాత రమభాయి అంబేద్కర్ 88 వర్ధంతిని అంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటిక జయరామ్ ఆధ్వర్యంలో మీనక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాభాయి చిత్రపటానికి అతిథులు, సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ ప్రతి గొప్ప వ్యక్తి విజయాల వెనుకా ఓ స్త్రీ మూర్తి ఉంటుందన్న నిజాన్ని రమా భాయి నిరూపించారని కొనియాడారు. ప్రతి ఒక్కరు బాబాసాహెబ్ అంబేద్కర్లము కాలేము గాని ప్రతి స్త్రీమూర్తి రమాబాయిలా తన తండ్రిని, భర్తని, కొడుకుని లేదా మనవణ్ణి ఓ ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దే అవకాశం ఉందని తెలిపారు. రమాబాయి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా గౌరవ అధ్యక్షులు గంధం ప్రకాష్ బాబు,జిల్లా ప్రదాన కార్యదర్శి రాజా రమేష్,ఉపాధ్యక్షులు శాంతిముని, ఆర్థిక కార్యదర్శి లక్ష్మీనారాయణ, టీచర్ వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో ఏర్పాట్లు పూర్తి కావాలి

- కౌంటింగ్ కేంద్రాల్లో వేగవంతంగా పనులు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వినోద్ కుమార్.వి
- కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం, **మేజర్ న్యూస్** : సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల్లో 48 గంటల్లో ఏర్పాట్లు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో పూర్తిగా బ్యారి కేడింగ్ చేపట్టాలని, కిటికీలను కూడా పూర్తిగా కవర్ చేసి గ్రిల్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అధికారులు, ఏజెంట్లు మరియు అభ్యర్థులు వచ్చేందుకు బ్యారి కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో టేబుల్స్, కుర్చీలు





వెంటనే ఏర్పాటు చేయాలని ఆర్ఓలను ఆదేశించారు. టేబుల్స్ ఏర్పాటు విషయమై స్కెచ్ పక్కాగా వేయాలన్నారు. ప్రతిరోజు కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించడం జరుగుతుందని, ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉండరాదన్నారు. కౌంటింగ్ పూర్తి అయ్యాక ఈవీఎం సీల్ వేసే ప్రక్రియ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల అధికారులకు టీ, స్నాక్స్ అందించేందుకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూపాల్ రెడ్డి, జి.వెంకటేష్, నోడల్ అధికారులు ఓబుల్ రెడ్డి, అప్పాజీ, రూప్ల నాయక్, శోభారాణి, గురుస్వామిశెట్టి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.